# 1-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి: 6 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 పార్ట్ – ఎ

అవగాహన – ప్రతిస్పందన 24 మార్కులు

1. ఈ కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1X8=8 మా ॥

పరహితములేని .............................................. సుమతీ!

(లేదా)

అంతరంగమందు .............................................. వినురవేమ

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

మిగిలిన ముగ్గురు స్నేహితులూ వెంటనే చురుగ్గా ఆలోచించారు. ఎలుక ఒక ఉపాయం చెప్పింది. ఆ ఉపాయం ప్రకారం కొంత దూరంలో వేటగాడు వెళ్ళే దారిలో జింక చచ్చిన దానిలా పడి ఉంటే కాకి జింక మీద వాలి దాని కళ్ళు పొడుచుకొని తింటున్నట్టు నటిస్తూ ఉంది. వేటగాడది చూసి ఎదురుగా జింక దొరికినందుకు మురిసిపోయాడు. జింకను భుజానికెత్తుకుందామని తాబేటిని కిందపెట్టి జింకవైపు నడిచాడు. అది చూసి ఎలుక వింటినారి కొరికింది. తాబేలు మడుగులోకి జారింది. ఎలుక కలుగులోకి దూరింది. కాకి కావ్ ఘంటూ ఎగిరింది. జింక చెంగున ఉరికింది.

ప్రశ్నలు:

2. వేటగాడు ఎందుకు మురిసిపోయాడు?
3. అపాయం దాటాలంటే ఏమి ఆలోచించాలి?
4. తాబేలుని బంధించిన వింటి నారిని కొరికి రక్షించినది ఎవరు?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4×1=4 మా ॥**

కుమ్మర్లు చెరువుల దగ్గర్నుంచి కుండల తయారీకి కావల్సిన మెత్తటి ఒండ్రు మట్టిని సేకరిస్తారు. అందులో ఉన్న చిన్న చిన్న రాళ్ళను, వేర్లను ఏరిపారేస్తారు. తర్వాత ఆ మట్టిలో కాస్త నీళ్ళు కలిపి కాళ్ళతో తొక్కుతారు. ఆ మట్టిని తీసుకొని స్థూపాకారంగా చేసి తిరిగే చక్రం సారెపై ఉంచి ఒడుపుగా కుండను తయారుచేసి ఆరబెడతారు. తరువాత వామిలో పెట్టి మంటపెడతారు. వామి చల్లారాక కుండల్ని బయటకు తీస్తారు.

ప్రశ్నలు:

6. కుండల తయారీకి ఎటువంటి మట్టి కావాలి?
7. కుండలను తయారుచేసే చక్రం పేరేమిటి?
8. 'వామి' వలన ఉపయోగం ఏమిటి?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

కులం దాటి, మతం దాటి, కొద్ది గొప్ప దాటి
సమభోగం, సమభాగ్యం, సమసంస్కృతి నాటి
కొత్త శాంతి, కొత్త కాంతి భరతావని నిండా
ఎత్తవోయ్! ఎత్తు, ఎత్తు ఆకాశంనిండా
ఎత్తండీ, ఎత్తరేం స్వాతంత్ర్యపు జెండా
ఎత్తవోయ్ ఎత్తు ఎత్తు ఆకాశంనిండా

ప్రశ్నలు:

10. కులమత భేదాలతోపాటు ఏ భేదాలను విడిచిపెట్టాలి?
11. ఆకాశం నిండా జెండా ఎత్తడమంటే నీవేమనుకుంటున్నావు?
12. కులం – మతం; భోగం-భాగ్యం వంటివి జంటపదాలు. పద్యంలో నున్న ఇటువంటి జంటపదాలు వెతికి రాయండి.
13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఈ కింది అపరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

మాకిష్టం మాకిష్టం
గలగల పారే నదులంటే
పంటపొలాలను సస్యశ్యామలంచేసే
సకల మానవాళికి నీరిచ్చే
నదులంటే మాకిష్టం
ఎప్పుడు తిరిగే పడవలతో
చెంగున దూకే చేపలతో
బారులు తీరే పక్షుల పరుసలతో
నిండి ఉండే నది ఒడ్డు అంటే మాకిష్టం
మాకు కష్టం మాకు కష్టం
నదులను కలుషితం చేస్తే
ఇసుకను తోడేళ్ళలా తోడేస్తే
మనకు నష్టం మనకు నష్టం

ప్రశ్నలు:

14. సకల మానవాళికి నీరిచ్చేది ఏది?

15. నది ఒడ్డున ఏ యే అందాలు ఉంటాయి?

16. నదులు కలుషితమైతే ఏమవుతుంది?

17. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## వ్యక్తీకరణ - సృజనాత్మకత 36 మార్కులు

ఈ కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2X2=4 మా ॥

18. చెడ్డ వారితో స్నేహం వలన కలిగే నష్టాలు రాయండి.

19. జారిన గుండె పాఠ్యభాగ రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X8=32 మా ॥

20. 'ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా' పాఠంలో కవి ఎటువంటి దేశం కావాలని కోరుకుంటున్నాడు?

(లేదా)

'కులం కన్నా గుణమే ముఖ్యము' అన్న దాన్ని సమర్థిస్తూ నాలుగు కారణాలు రాయండి.

21. చిత్రాంగుడు రాజభవనం నుంచి అడవికి చేరుకున్నవిధం రాయండి.

(లేదా)

జారిన గుండె పాఠంలో ముసలితండ్రి కొడుకులు ఎలాంటి వాళ్ళు? వాళ్ళ గురించి మీ అభిప్రాయమేమిటో రాయండి.

22. విక్రమార్కుడు ధైర్యాన్ని ప్రదర్శించిన ఒక సంఘటనను పాఠం ఆధారంగా రాయండి.

(లేదా)

త్యాగం పాఠంలో ఏ విషయాలు మీకు అద్భుతంగా అనిపించాయి? ఎందుకో తెల్పండి?

23. మంథరకుడు ఆపద నుండి బయటపడిన సన్నివేశాన్ని సంభాషణ రూపంలో రాయండి.

హిరణ్యకం : ఏం కొంప మునిగిపోయిందని వస్తున్నావ్? మేం వస్తున్నాం కదా?

మంథరకం : చిత్రాంగుణ్ణి రక్షించారో, లేదోననే భయంతో వస్తున్నాను.

హిరణ్యకం : ఇప్పుడు చూడు, వేటగాడు ఇటే......

(లేదా)

'మణిపూసలు' పాఠం ఆధారంగా నీతి పద్యాలకు సంబంధించి నీకు బాగా నచ్చిన నాలుగు నీతి వాక్యాలను రాయండి.

Regd.No. | Marks:

# 1-B

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - బి

తరగతి: 6 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................ క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాదానాలు బ్రాకెట్లలో గుర్తించండి. **20 × 1 = 20**

24. పాల <u>చవి</u> జెఱచుగావున (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) బాణం బి) రుచి సి) మాట డి) నీరు

25. మిత్రునికోసం <u>కలత</u> పడుతున్నాయి (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) వెదకుట బి) కలగనడం సి) ఆందోళన డి) కరుణ

26. సమాజంలో ________ <u>ధనిక</u> భేదాలు కనిపించకూడదు (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) ( )

ఎ) పేద బి) వృద్ధ సి) అంధమతులు డి) నిరంకుశులు

27. <u>పగలు</u> సూర్యుని వెలుగుంటే ________ చంద్రుని కాంతి ఉంటుంది. ( )

(వ్యతిరేక పదాన్ని గుర్తించండి)

ఎ) చీకటి బి) అంధకారం సి) నలుపు డి) రాత్రి

28. కొలనులో కమలం వికసించింది. తాబేలు సరస్సు నుంచి పైకి వచ్చింది.

(సమానార్థక పదాలు గుర్తించండి) ( )

ఎ) కొలను, సరస్సు బి) కమలం, తాబేలు సి) కొలను, కమలం డి) తాబేలు, సరస్సు

29. ఆకాశం నిండా జెండా ఎగుర వెయ్యండి (పర్యాయ పదాలు గుర్తించండి) ( )

ఎ) ధ్వజం, విమానం బి) గాలిపటం, విమానం

సి) పతాకం, టెక్కెము డి) పతాకం, విమానం

30. ఓర్పు లేకపోతే కార్యం పూర్తికాదు (వికృతి పదం గుర్తించండి) ( )

ఎ) కష్టం బి) కర్జం సి) చెలిమి డి) కలిమి

31. ఆకసం లో మబ్బులు కమ్మాయి (ప్రకృతిని గుర్తించండి) ( )

ఎ) ఆకశం బి) ఆగాశం సి) అకసం డి) ఆకాశం

32. ఒక హల్లుకు వేరొక హల్లు ఒత్తుగా చేరితే దానిని ఏ అక్షరం అంటారు? ( )

ఎ) పరుషాక్షరం బి) ద్విత్వాక్షరం సి) సంయుక్తాక్షరం డి) సరళాక్షరం

33. ఈ కింది అక్షరాల్లో 'క వర్గ'కు చెందని అక్షరాన్ని గుర్తించండి. ( )

ఎ) ఖ బి) ఝ సి) ఘ డి) జ

34. ఈ కింది వాటిలో అనునాసికాక్షరాలు గుర్తించండి ( )

ఎ) ఙ, ఞ, ణ, న, మ బి) జ, చ, ట, త, ప

సి) ఞ, ణ, క, త, ప డి) మ, ణ, జ, చ, క

35. "యమున, వనజ, లలిత, రమణి తోటకు వెళ్ళారు". ఈ వాక్యంలోనున్న అంతస్థములు గుర్తించండి. ( )

ఎ) య, న, త, మ బి) య,ర, ల, వ సి) న, జ, త, మ డి) ము, జ, త, ణి

36. నామవాచకానికి లేదా సర్వనామానికి ఉన్న గుణాన్ని తెలిపే పదాన్ని ఏమంటారు? ( )

ఎ) క్రియ బి) అవ్యయం సి) విశేషణం డి) ద్రుతము

37. 'వైష్ణవి ఉదయాన్నే పాఠశాలకు వెళ్ళింది' ఈ వాక్యంలో క్రియను గుర్తించండి. ( )

ఎ) ఉదయాన్నే బి) పాఠశాలకు సి) వైష్ణవి డి) వెళ్ళింది

38. ఒక సమాపకక్రియ, అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలతో ఏర్పడే వాక్యాన్నేమంటారు?( )

ఎ) సమాపక వాక్యం బి) సామాన్యవాక్యం సి) సంయుక్త వాక్యం డి) సంశ్లిష్ట వాక్యం

39. 'అరుణ, అనూష ఊరికి వెళ్ళారు'. ఇది ఏ రకమైన వాక్యం ( )

ఎ) సంయుక్త వాక్యం బి) సామాన్యవాక్యం సి) సంశ్లిష్ట వాక్యం డి) మహావాక్యం

40. <u>ఒకప్పుడు</u> నేను రాజు దగ్గర ఉండేదాన్ని (పదాన్ని విడదీసినది గుర్తించండి) ( )

ఎ) ఒక్క+అప్పుడు బి) ఒక్కొక్క+అప్పుడు సి) ఒక+అప్పుడు డి) ఒక్కని+అపుడు

41. 'కార్యము+ఎల్ల' (పదాలను సంధి చేసినది గుర్తించండి) ( )

ఎ) కార్యమెల్ల బి) కార్యమొల్ల సి) కార్యంబునెల్ల డి) కార్యమేల

42. నివ్వెరపోవు: (సొంత వాక్యం రాయండి).

________________________________________

43. పరిస్థితి దిగజారడం: (సొంత వాక్యం రాయండి).

________________________________________